# ఈ శిక్ష నేను కోరింది కాదు

— పొత్తూరి పద్మిని



లంచ్ అవర్‌లో స్టాఫ్ రూమ్‌లోకి వచ్చిన వాసంతి మొహం వైపు చూసింది శారద. ఆమె కళ్ళు బాగా ఏడ్చినట్లు వున్నాయి. ఎప్పుడూ మౌనంగా తన పనేదో తాను చేసుకుపోయే వాసంతికి శారద ఒక్కర్తే స్నేహితురాలు.

"వాసంతీ....ఏమిటలా వున్నావు....." భుజం మీద చేయి వేసి ఆప్యాయంగా అడిగింది.

ఆ ఓదార్పుకి తట్టుకోలేక వెక్కి వెక్కి ఏడ్చింది వాసంతి!

"లంచ్‌కి.....ఇంటికి వెళ్ళిన నువ్వు ఏమిటే వెంటనే వచ్చేసావు?...ఇంట్లో ఏమైనా గొడవలు జరిగాయా? వాసంతి కళ్ళల్లోకి చూస్తూ అడిగింది శారద.

"శారదా.....నాకు బ్రతకాలని లేదు....నేను చచ్చిపోతే ఏడ్చే వాళ్ళూ లేరు.....కనీసం నా కడుపున పుట్టిన పిల్లలు కూడా లేరు......ఈ బాధ తట్టుకోలేక నేను ఏదో ఒక రోజు...."

"వాసంతీ....." పెద్దగా అరిచింది శారద.

"వాసంతీ....నాకో నిజం చెప్పు....మీ వారు తాగుబోతా?"

"ఉహు....."

"తిరుగుబోతా....."

కాదని అడ్డంగా తలూపింది.

"మరి.....జూదరా......"

"కాదు...."

"మరి....అత్తగారు....ఆడపడుచుల వల్ల బాధా...."

"కాదూ.....కాదూ....."

"మరేమిటే....పిల్లలు లేరని.....దానికి కారణం నువ్వని నిన్ను చిత్రహింస పెడుతున్నాడా....!"

ఇక సమాధానం చెప్పలేక "శారదా.....ఒక్కసారి నువ్వు సాయంత్రం నాతో మా ఇంటికిరా.....లేదా.... ఆఫ్ డే లీవ్ పెట్టి వెళదాం పద.....నా జీవితం ఎంత భయంకరమైనదో.....నువ్వే నీ కళ్ళతో చూడవచ్చు...." అంది వాసంతి.

"ఆల్‌రైట్.....అలాగే...." అంది శారద.

**

దగ్గరగా వేసివున్న తలుపులు తోసుకుని లోపలికొచ్చారు శారద వాసంతిలు. హాల్లో మంచం మీద పడుకున్న వ్యక్తి "ఎవరూ..." అంటూ ఇటు తిరిగాడు. అతని ముఖం చూసిన శారద తన శరీరం వశం తప్పి అగాధంలోకి పడిపోతున్నట్లు "శరత్....శరత్!" అనుకుంది. శరీరం అంతా అసహ్యంతో కంపించింది.

"మేమేనండీ.,...ఈవిడ నా కొలీగ్.....క్లోజ్ ఫ్రెండ్ శారద..... శారదా.....మావారు...." అంటూ పరిచయం చేసింది. ఆమె ముఖంలోకి చూసిన శరత్ మొహంలో నెత్తుటి చుక్కలేదు. సిగ్గు....బాధల మధ్య తల దించుకున్నాడు అని శారదకు అర్థం అయ్యింది.

"కూర్చో....శారదా....కాఫీ కలుపుకొని వస్తాను" వంటింటిలోకి వెళుతున్న వాసంతిని అనుసరించింది శారద కూర్చోకుండా!

గతంలోకి మనస్సు లాగుతున్నా....తమాయించుకుంది. ఆవేశాన్ని అణచుకుంది.

"శారదా.....చూసావుగా ఆయన్ని....." ఏడ్వలేక చిరునవ్వుతో అంటున్న వాసంతి వైపు చూసి

"అసలు...ఏం జరిగింది....." నూతిలోంచి వచ్చాయి ఆమె మాటలు.

"హూ.....పెళ్ళి అయిన మూడో రోజు పసుపు బట్టలతో మేము తిరపతి వెళ్ళి తిరిగి వస్తున్నప్పుడు మేం ప్రయాణం చేస్తున్న కారు యాక్సిడెంట్ అయింది. ఆ సమయంలో దేవుడు నా ప్రాణాలు తీసుకెళ్ళినా బాగుండేది. ఈయనకి వెన్నుపూస దెబ్బతిని ఏ సుఖానికీ నోచుకోలేక.... .ఇలా వున్నారు.....ఆయన నిస్సహాయ పరిస్థితికి....చికాకూ....కోపం.....అనుమానం తోడై నన్ను చిత్రహింస చేస్తున్నారు. కోరికలని అదుపులో పెట్టుకుని సమాజం కోసం జీవంలేని శవంలా బ్రతుకుతున్నాను. పెళ్ళి అయిన పది సంవత్సరాలుగా ఈ నరకాన్ని అనుభవిస్తున్నాను. చావలేక బ్రతకలేక ఏడ్చేసింది వాసంతి. ఆమె దయనీయ పరిస్థితికి కన్నీరు కార్చకుండా వుండలేక పోయింది శారద. అక్కడ నిలవలేక కాఫీ కూడా త్రాగకుండా ఇంటికి వచ్చేసింది. బెడ్ మీద పడి వెక్కి వెక్కి ఏడ్చింది శారద. ఎంత వద్దనుకుంటున్నా గతంలోకి వెళ్ళింది మనస్సు.

* * *

ఉయ్యాల బల్ల మీద కూర్చుని పుస్తకానికి అట్ట వేసుకుం

టున్న శారద గేటు శబ్దం అవుతే ఎవరా అని తల ఎత్తింది. మంచి ఒడ్డూ పొడుగూతో బ్లాక్ కలర్ ప్యాంట్ లైట్ ఎల్లో కలర్ షర్ట్ టక్‌చేసి చేతిలో బ్రీఫ్ కేస్‌తో లోపలికి వస్తున్న అత్నని తేరిపార చూసింది శారద.

''ఎవరు కావాలండీ....'' నెమ్మదిగా అడిగింది.

''ఇక్కడ....అదే....ఈ ఇంట్లో రూమ్ ఖాళీ వుందని తెలిసి....''

''ఆ...మీరేం...చేస్తుంటారు....''

''నేను ప్రైవేట కంపెనీలో ఉద్యోగం...'' నమ్రతగా చెప్పాడు.

''కూర్చోండి. నాన్నగారిని పిలుస్తాను'' సోఫా చూపించి లోపలికెళ్ళింది. వెళ్ళిన ఆమె వైపు చూస్తూ ''చక్కగా వుంది'' అచ్చ తెలుగులో అనుకున్నాడు.

తండ్రికి అతనితో మాట్లాడాక గది చూపించింది. మర్నాడే చేరిపోయాడు. చదువులో పడి అతన్ని ఆమె ఎన్నడూ గమనించలేదు. అతనూ వంచిన తల ఎత్తకుండా తన పనేదో తాను చేసుకుని పోతుండేవాడు. అత్నని చూసి చాల ముచ్చట పడిపోయారు శారద తల్లీ తండ్రి.

ఒక రోజు పార్వతమ్మ రావుగార్లు అదే ఊళ్ళో పెళ్ళి కెళ్ళారు. శారద ఆ రోజు కాలెజి శెలవు కారణంగా ఇంటి దగ్గరే వుండిపోయింది. తలపోటుగా వుంటే కాఫీ కాచుకుందామని లేచింది. ఇంతలో [redacted] ఎవరా అని తలుపు తీసింది. ఎదురుగ్గా [redacted] చూపింది.

''మంచి నీళ్ళు [redacted]'' అడిగాడు. మౌనంగా వంట [redacted] పోస్తున్న శారద నడుం చుట్టూ [redacted] బిందె వదిలేసింది. అతని చేతులు మరింత [redacted]. వీధి తలుపు వేసి ఎప్పుడొచ్చాడో ఆమె [redacted]

''ఛీ....వదులు.....ఏమిటిదీ!'' అసహ్యంగా [redacted]

''ప్లీజ్.....ఈ అవకాశం కోసం ఎన్నో [redacted] చూస్తున్నానో....కాదనకు......''

''యూ.....బాస్టర్డ్...'' గింజుకుంది.

మేకవన్నె పులి, ఆషాఢభూతి కథల్లో చదివింది. ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తోంది శారద. అరుస్తున్న శారద నోటిని అరచేత్తో గట్టిగా మూసేడు. ఈడ్చుకుంటూ బెడ్ రూమ్‌లోకి తీసుకెళ్ళాడు. బలిష్టమైన అతని చేతుల్లోంచి విడివడలేక నిస్సహాయంగా ఓడిపోయింది. వెకిలిగా నవ్వుతూ వెళ్ళిపోతూ వడిలిన పూవులా పడివున్న శారద పెదవులపైన గట్టిగా ముద్దు పెట్టుకొని బుగ్గన చిటిక వేసి ''గుడ్ బై'' అంటూ వెళ్ళిపోయాడు. అతని రాక్షసత్వానికి నోరు నెప్పిపుట్టేలా తిట్టుకుంది. తనలో తను ఏడ్చింది. వెళ్ళిన అతని వైపు అసహ్యంగా చూసింది. కాండ్రించి ఉమ్మింది. వాళ్ళ వంశం నాశనం అవ్వాలని తిట్టింది. కుక్క చావు చావాలని శపించింది. టైమ్ చూసుకుంది. తల్లి దండ్రి వచ్చే సమయానికి స్నానం చేసి శుభ్రంగా తయారయింది. తెల్లవార్లూ ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది. ఆత్మహత్య




చేసుకునేంత పిరికితనం తనలో లేదు. అపవిత్రం అయిన ఈ శరీరం అతనకే అంకితం ఇవ్వాలనుకుంది. అతనితో మర్నాడు మాట్లాడి పెళ్ళికి ఒప్పించాలని మనస్సు మార్చుకుని ప్రశాంతంగా నిద్రపోయింది. కానీ మర్నాటి ఉదయం అతని రూమ్ వైపు చూస్తే తాళం వెక్కిరించింది. ఫ్యాక్టరీకి వెళ్ళిపోయింటూ [redacted] సాయంత్రం కాలేజీ నుండి వచ్చాక చూసింది. [redacted] ఆమెని చూసి పగలబడి నవ్వినట్లు అయ్యింది. మళ్ళీ మర్నాటి సాయంత్రం తలుపు తాళం తీసి వుంది. ఆత్రంగా [redacted] తండ్రి మాటలతో ఆమె గుండె నీరు [redacted] చేశాడు.....'' ఎందుకని, ఇప్పుడెక్క [redacted] రాని జవాబులు! ఏడుస్తు గుండె [redacted] అతని వంచనకి బలి అయిన [redacted] కఠినంగా ఆ దేవుడు [redacted] మనస్సు మార్చుని తండ్రి [redacted] గతాన్ని పూర్తిగా [redacted] చేసిన ఘాతుక చర్య [redacted] వుంది. ఆ రాక్షసుడు వాసంతి భర్త కావటం [redacted] దురదృష్టం. అతను చేసిన పాపం వాసంతికి శాపం అయింది. శారదకి చేసిన అన్యాయానికి దేవుడు విధించిన శిక్షకి సంతోషించాలో, అతను చేసిన పాప నికి శాపగ్రస్తురాలిగా నరకాన్ని అనుభవిస్తున్న వాసంతిని చూసి జాలిపడాలో ఆలోచించలేక పోతోంది శారద. అందుకే శారద ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళిందో ఒక్క శారదకీ, శరత్‌కి తప్ప మూడో మనిషికి తెలియదు.